టాస్క్ శిక్షణ.. ఉపాధి కల్పన

- కమ్యూనికేషన్ లైఫ్ స్కిల్స్‌లో శిక్షణ
- ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అవకాశాలు
- డిగ్రీ విద్యార్థులకు వారంపాటు శిక్షణ


అవగాహన కల్పిస్తున్న శిక్షకులు

గంభీరావుపేట: గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి వేటలో వెనుకపడకూడదనే ఉద్దేశంతో టాస్క్ ఆధ్వర్యంలో నైపుణ్యాల శిక్షణ ఇచ్చారు. కమ్యూనికేషన్, లైఫ్ తదితర స్కిల్స్‌లో నైపుణ్యాల పెంపునకు గంభీరావుపేట మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో టాస్క్ అండ్ కెరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. వారం రోజులపాటు 50 మంది విద్యార్థులకు జీవ నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చారు.

పోటీప్రపంచానికి దీటుగా..

డిగ్రీ పూర్తికాగానే ఉద్యోగ వేటలో వెళ్లే విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా వివిధ జీవ నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చారు. ఇంటర్వ్యూను ఎదుర్కోవడం ఎలా.. ఉద్యోగం చేస్తున్న సమయంలో అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్.. టీమ్‌వర్క్‌లో ఎలా ఇమిడిపోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణనే కాకుండా ఏటా జాబ్‌మేళాలు నిర్వహిస్తుండడంతో ఇక్కడి విద్యార్థులు డిగ్రీ చదువు పూర్తికాగానే ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు సాధిస్తున్నారు.

శిక్షణ అంశాలు ఇవీ..

కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ప్రొఫెషనల్ గ్రూమింగ్, ఎఫెక్టివ్ స్పీకింగ్, టీం వర్క్, టైమ్ మేనేజ్‌మెంట్, గోల్ సెట్టింగ్ వంటి జీవ నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చారు.

భరోసా కలిగింది


టాస్క్ అండ్ కేరీర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో మాకు ఇచ్చిన నైపుణ్య శిక్షణతో భరోసా కలిగింది. ఉద్యోగ, ఉపాధిరంగాల్లో రాణించేందుకు టాస్క్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది.

– లావణ్య, డిగ్రీ ఫైనలియర్

ఆత్మవిశ్వాసం పెరిగింది


చదువు పూర్తయ్యాక ఉద్యోగ, ఉపాధి శిక్షణకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా కాలేజీలోనే అన్ని రకాల నైపుణ్యాలలో శిక్షణ ఇస్తున్నారు. నైపుణ్య శిక్షణతో మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది.

– వైష్ణవి, డిగ్రీ ఫైనలియర్

భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని..


మారుమూల ప్రాంత విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని టాస్క్ ఆధ్వర్యంలో నైపుణ్యాల పెంపుదలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఏటా మెగా జాబ్‌మేళాలు నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం.

– ప్రొఫెసర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్

అన్ని విభాగాల విద్యార్థులకు శిక్షణ


డిగ్రీలో ఫైనలియర్ ఆర్ట్స్, సైన్స్ అన్ని విభాగాల విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. ప్రస్తుతం 50 మంది శిక్షణ పొందారు. త్వరలోనే కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తాం. ఇంటర్వ్యూ, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించాం.

– జనగామ శ్రావణ్‌కుమార్, టాస్క్ కో–ఆర్డినేటర్

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈఈ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని దుమాల, పదిర, ఎల్లారెడ్డిపేట, రాగట్లపల్లి, రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్ గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని ఏఈఈ కోరారు.

ఏబీవీపీ రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్‌గా శివ


పెండ్యాల శివ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లికి చెందిన పెండ్యాల శివ ఏబీవీపీ రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రకటించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి, కార్యదర్శి ఝాన్సీ, రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ రంజిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

'భారత్ సంకల్ప్ యాత్ర'


అవగాహన కల్పిస్తున్న అధికారులు

వేములవాడరూరల్: మండలంలోని నూకలమర్రి గ్రామంలో ఆదివారం భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా సమావేశం నిర్వహించారు. జీపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి గ్రామంలోని అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంరెడ్డి, భారత్ సంకల్ప్‌యాత్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, వ్యవసాయ శాఖ, వెటర్నరీ, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్, నేచురల్ గ్యాస్, సివిల్ సప్లైస్, హెల్త్, ఫిషరీస్, వివిధ శాఖల అధికారులు, వార్డుసభ్యులు, కార్యదర్శి, మహిళలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని 3వ వార్డులో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్ నుంచి కోనెసెట్ డయగ్నస్టిక్స్ యాజమాన్యం సిరిసిల్లలో ఉచిత శిబిరం నిర్వహించడంపై హర్షం వ్యక్తంచేశారు. సుమారు 300 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: ప్రభుత్వం, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలో భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీఎస్‌సీ హెల్త్‌కేర్ వైద్యులు, భవననిర్మాణ కార్మికులు ఉన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో 'ఆరోగ్యమస్తు'

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ, ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం ఆరోగ్యమస్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో పీడియాట్రిక్స్ వైద్యులు డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ నీలిమా, చెస్ట్ ఫిజీషియన్ పీఎస్. రాహుల్, ప్రిన్సిపాల్ రజని, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం


బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

సిరిసిల్లటౌన్: హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో టీటీడీ సౌజన్యంతో ఆదివారం సిరిసిల్లలో భగవద్గీత పఠన పోటీలు నిర్వహించారు. విజ్ఞాన వర్ధిని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్ విభాగంలో మొదటి బహుమతి మహిశ్రీ, ద్వితీయ శ్రీహిత, తృతీయ మంజునాథ్, జూనియర్ విభాగంలో మొదటి ప్రశస్థి, ద్వితీయ విఘ్నేష్, తృతీయ లత్విక పొందారు. విజేతలకు టీటీడీ కార్యక్రమ నిర్వాహకులు రామిరెడ్డి, కృష్ణమూర్తి, ధర్మ ప్రచార సభ్యులు కొత్వాల్ సతీశ్‌కుమార్, కేశెట్టి వీరన్న, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్స్ డే



తంగళ్లపల్లి: మండలకేంద్రంలో ఆదివారం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎడమల హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి డీఎస్.నకార చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. విశ్రాంత ఉద్యోగులు రాపెల్లి ఆనందం, భూపతి, రాజయ్య, నారాయణ, రామచంద్రం, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ముస్తాబాద్: మండలంలోని తెర్లుమద్ది, నామాపూర్ క్రాసింగ్ వద్ద ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. వాహనదారులు మద్యంతాగి వాహనాలు నడపవద్దని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నార

భగవద్గీత నగర సంకీర్తన

వీర్నపల్లి: మండలకేంద్రంలో భగవద్గీత కమిటీ సభ్యుడు చిదుర గణేశ్ ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత నేర్చుకుంటున్న బాలబాలికలతో కలిసి వాడవాడలా తిరుగుతూ నగర సంకీర్తనలు చేశారు. భగవద్గీత వచనాలు, భక్తి గీతాలు పాడారు. అందరూ ఆధ్యాత్మిక వైపు నడవాలని తెలిపారు. సువిద్య, యువిగ్న, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు


ఆయిల్‌పామ్ సాగును పరిశీలిస్తున్న ఎంపీపీ

ముస్తాబాద్: ఆయిల్‌పాం సాగుతో రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని ఎంపీపీ జనగామ శరత్ రావు అన్నారు. మండలంలోని మద్దికుంటలో రైతులు సాగుచేస్తున్న ఆయిల్‌పామ్ పంటను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుకు అధికారులు ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు. తక్కువ నీటితో మూడేళ్లలోనే దిగుబడులు సాధించవచ్చన్నారు. ఇప్పటికే మండలంతోపాటు ఇతర మండలాల్లో రైతులు ఆయిల్‌పామ్ సాగుకు మొగ్గు చూపుతున్నార న్నారు. అనంతరం పంట లాభాలను రైతులకు వివరించారు. జితేందర్ రావు, భూమయ్య, శ్రీనివాస్, మల్లేశం, పర్శరాములు తదితరులున్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి


మాట్లాడుతున్న స్వామిగౌడ్

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ముదిరాజ్ సంఘం భవనంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ అధ్యక్షతన ఆదివారం సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు వర్దవెల్లి స్వామిగౌడ్ హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీకి ఓట్లువేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ సత్తాచాటా లని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. గ్రామస్థాయినుంచి పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెక్కపెల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కన్నం జనార్దన్, మండల కోశాధికారి తడగొండ సాయిలు, దినేశ్, భార్గవి, శ్రుతి, అమూల్య, తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడితే సహించం


మాట్లాడుతున్న గోపాల్‌రావు

ముస్తాబాద్: రాజకీయ నాయకులకు గెలుపోటములు సహజమని, అధికారంలోకి వచ్చామనే గర్వంతో కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కల్వకుంట్ల గోపాల్‌రావు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ మండల కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండ్రోజుల క్రితం సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారనే అక్కసుతో బీఆర్ఎస్ శ్రేణులను బెదిరించారని, సరికాదన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నా బెదిరింపులకు పాల్పడలేదన్నారు. మంచి పరిపాలన అందించి, అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ నాయకులకు కేసులు కొత్తకాదన్నారు. సెస్ డైరెక్టర్ సందపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, కొండ శ్రీను, మల్లేశ్, మనోహర్, బాపురావు, స్వామి, నవాజ్, జహంగీర్, నర్సింలు, కృష్ణ, మల్లయ్య, గిరి, తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్య కుదిరిన సాగు ఒప్పందం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రం శివారులోని సింగసముద్రం ఆయకట్టు సాగునీటి వాడకంలో రెండు గ్రామాల మధ్య నెలకొన్న సాగునీటి సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. మండంలోని రాచర్ల బొప్పాపూర్, ఎల్లారెడ్డిపేట గ్రామాల మధ్య సాగునీటి పారకంపై రైతులు కాలువల పూడికతీతపై వివాదానికి దిగారు. రెండు గ్రామాల రైతులకు సంబంధించి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలోని సాగునీటి కాలువలను ఇరుగ్రామాల రైతులు పూడికతీత పనులు చేపట్టాలని కాలువల కనెక్టింగ్ చైర్మన్ ఒగ్గు బాల్‌రాజ్, బొప్పాపూర్ సర్పంచ్ కొండపురం బాల్‌రెడ్డి రైతులతో సమావేశమై ఆదివారం నిర్ణయించారు. మంగళవారం నుంచి జేసీబీసాయంతో సింగసముద్రం నుంచి వచ్చేనీటికి పలుచోట్ల గండ్లు పూడ్చివేయాలని నిర్ణయం తీసుకున్నారు. కొంతకాలంగా పూడికతీత పనుల విషయంలో నెలకొన్న సమస్య పరిష్కారమైంది

వివాహిత అదృశ్యం


కూర అనీల

వేములవాడ: వేములవాడ పట్టణంలోని భవానినగర్‌కు చెందిన కూర అనీల(24) ఈనెల 16 నుంచి కనిపించడం లేదని పట్టణ సీఐ కరుణాకర్ ఆదివారం తెలిపారు. కరీంనగర్‌లోని తన పుట్టింటికి వెళ్తానని చెప్పి కూతురు శైనికతో కలిసి వెళ్లింది. తల్లిగారింటికి చేరుకోలేదు. ఎవరికైనా కనిపిస్తే వేములవాడ పోలీస్‌స్టేషన్ లేదా 87126 56413, 88015 07608 నంబర్లలో సమాచారం ఇవ్వాలని కోరారు.

నియామకం


నియామకపత్రం అందిస్తున్న నాయకులు

కోనరావుపేట: బీసీ యువజన సంఘం సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా పాకాల వినయ్‌గౌడ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పాకాల శ్రీకాంత్ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేశ్ గౌడ్, జిల్లా నాయకులు పెద్దూరి శ్రావణ్‌కుమార్, అక్కపెల్లి నాగరాజు, చిగురు వెంకన్న, మహిపాల్, కుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని పదిర, రాగట్లపల్లి గ్రామాల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. ముస్తాబాద్ మండలం గూడెంకు చెందిన కొమరె వినయ్, రాచర్ల బొప్పాపూర్‌కు చెందిన మామిండ్ల శ్రీనివాస్, అగ్రహారంకు చెందిన పొన్నవేణి రవి, పులి శ్రీనివాస్, భాస్కర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రభుత్వ విప్ ఆదికి ఘన స్వాగతం

- జిల్లాకు చేరుకున్న ఆది శ్రీనివాస్
- గజమాలతో నాయకుల సత్కారం


వేములవాడ: ఆది శ్రీనివాస్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

వేములవాడ: ప్రభుత్వ విప్‌గా నియామకమై వేములవాడకు చేరిన ఆది శ్రీనివాస్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మూలవాగు బ్రిడ్జివద్ద క్రెయిన్‌తో గజమాలవేసి ఘనస్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

తంగళ్లపల్లి: వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోని) ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆది శ్రీనివాస్ మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హనీఫ్, గుగ్గిళ్ల భరత్ గౌడ్, రాజు, గుగ్గిళ్ల శ్రీనివాస్, రాములు గౌడ్, అరెపల్లి బాలు, బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: ప్రభుత్వ విప్‌గా జిల్లాకు, నియోజకవర్గానికి వచ్చిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మండలనాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కచ్చకాయల ఎల్లయ్య, నాయకులు బాదవేణి బాలరాజు, నాయిని ప్రభాకర్‌రెడ్డి, సురభి భాస్కర్‌రావు, సంజీవ్, సాసాల రాజు, నాగరాజు, విజయ్, మల్లేశం తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.

జిల్లెల వద్ద..

చందుర్తి (వేములవాడ): జిల్లా సరిహద్దు గ్రామమైన జిల్లెల వద్ద చందుర్తి మండల నాయకులు ఆదికి ఘనస్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ముస్కు పద్మ, సనుగుల సింగిల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి నాగిరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ముస్కు మల్లారెడ్డి, మ్యాకల పర్శరాములు, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, మండలంలోని పలు గ్రామాలకు చెందిన 50మంది పార్టీ శ్రేణులు ఉన్నారు.

ఆది శ్రీనివాస్‌కు సన్మానం

ఎల్లారెడ్డిపేట: జిల్లాలో పర్యటించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌గా నియమితులై తొలిసారిగా వచ్చిన ఆది శ్రీనివాస్‌ను మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ..ఆది శ్రీనివాస్‌ను విప్‌గా నియమించడంపై సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, నాయకులు లింగం గౌడ్, రాజేందర్, తదితరులున్నారు.

ముస్తాబాద్: ప్రభుత్వ విప్‌గా నియామకమైన ఆది శ్రీనివాస్‌ను సిరిసిల్లలో కలిసి సన్మానించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి తెలిపారు. మండల అభివృద్ధి పనులపై వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి, గుండెల్లి శ్రీనివాస్, గజ్జెల రాజు, వొరగంటి తిరుపతి, గోవర్దన్ నాయక్, నర్సింలు, నరేశ్ తదితరులున్నారు.

వేములవాడ: ప్రభుత్వవిప్‌గా నియమితులై వేములవాడకు వచ్చిన ఆది శ్రీనివాస్‌ను డీఎస్పీ నాగేంద్రచారి కలిశారు. అనంతరం ఆయనకు పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

స్వాగత ర్యాలీకి తరలిన నాయకులు

రుద్రంగి: ప్రభుత్వ విప్‌గా ఆది శ్రీనివాస్ మొదటిసారి నియోజకవర్గానికి వస్తుండగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లెల్ల నుంచి నిర్వహిస్తున్న స్వాగత ర్యాలీకి మండలపార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. డీసీసీ కార్యదర్శి చెలుకల తిరుపతి, నాయకులు సూర యాదయ్య, ఎర్రం శ్రీనివాస్, నర్సయ్య, ముత్యం రావు, మనిసాయి, అనిల్, ఆదిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు.

పరామర్శ

రోడ్డు ప్రమాదంలో గాయపడి శనివారం రాత్రి మృతి చెందిన మండలకేంద్రానికి చెందిన మోత గంగాధర్ కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. నాయకులు, తదితరులున్నారు.

మొక్కులు తీర్చుకునేందుకు తిరుపతికి..



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి కావాలని కోరుతూ తిరుపతి వస్తామని కాంగ్రెస్ పార్టీ వీరాభిమానులు మొక్కుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మొక్కులు చెల్లించుకునేందుకు ఆదివారం తిరుపతికి వెళ్లారు. ఎల్లారెడ్డిపేటకు చెందిన త్యాగం లక్ష్మీనర్సు, పుల్లయ్యగారి తిరుపతి కాంగ్రెస్ పార్టీకి వీరాభిమానులు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోపాటు సిరిసిల్ల ఎమ్మెల్యేగా మహేందర్‌రెడ్డి గెలిస్తే తిరుపతికి వస్తామని మొక్కుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మొక్కు తీర్చుకునేందుకు వీరిద్దరు ఆదివారం తిరుపతికి బయలుదేరి వెళ్లారు.

పరామర్శ

వేములవాడఅర్బన్/చందుర్తి: మండలంలోని ఎంపీపీ బైరగోని లావణ్య భర్త రమేశ్ ఇటీవల ప్రమాదంలో గాయపడి వేములవాడ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. రమేశ్‌ను మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాగరాజు ఆదివారం పరామర్శించారు. ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు.

వివాహ వేడుకకు హాజరు


వివాహ వేడుకలో పాల్గొన్న లక్ష్మీనర్సింహారావు

కోనరావుపేట: మండలంలోని మల్కపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కట్ల బీరయ్య యాదవ్ కుమారుడు ప్రదీప్ వివాహం ధర్మారంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో ఆదివారం జరిగింది. కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనర్సింహారావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు ఆరె మహేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాములు దగ్ధం

కోనరావుపేట: మండలంలోని మరిమడ్ల గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు చెందిన గడ్డివాములు ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన ఆకుల చిన్న నారాయణ తన ఇంటి సమీపంలో 150 కట్టలు గడ్డిని, సింగం పెద్ద నారాయణ 50 కట్టల గడ్డిని నిల్వ ఉంచారు. శనివారం రాత్రి గడ్డి వాములకు నిప్పంటుకోగా గ్రామస్తులు ఫైరింజన్‌కు సమాచారమివ్వగా వారు చేరుకొని మంటలనార్పారు. ఆకుల చిన్న నారాయణకు సుమారు రూ.50 వేలు, సింగం పెద్ద నారాయణకు రూ.25 వేల నష్టం వాటిల్లింది. బాధిత రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కేక్ కట్ చేసిన నాయకులు

వేములవాడ: వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. వేములవాడ నందికమాన్ వద్ద పార్టీ జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు తదితరులున్నారు.


కేక్ కట్ చేస్తున్న నాయకులు

భక్తుల మధ్యలో కోడెలు



వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ పెరగడంతో ఆలయంలోకి వెళ్లడం కోడెలకు గగనంగా మారింది. దీంతో భక్తుల మధ్యలోనే అవి నిలబడిపోతుండటంతో భయాందోళనకు గురవుతున్నారు. కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా కోడెలకు సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నాయి.